క్లుప్తంగా

బీఈడీ కళాశాలపై చర్యలు తీసుకోవాలి



తెయూ(డిచ్‌పల్లి): నిబంధనలకు విరుద్ధంగా విద్యార్థుల నుంచి అధిక ఫీజులు వసూలు చేస్తున్న రాఘవేంద్ర బీఈడీ కళాశాలపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ విద్యార్థి పరిషత్ (టీజీవీపీ) నగర అధ్యక్షుడు అఖిల్ డిమాండ్ చేశారు. ఈమేరకు శుక్రవారం తెలంగాణ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ యాదగిరిని కలిసి, వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా అఖిల్ మాట్లాడుతూ.. కళాశాలలో అర్హత గల అధ్యాపకులు లేరని, కనీస మౌలిక సదుపాయాలు, వసతులు లేకుండా నిర్వహిస్తున్నారని ఆరోపించారు. కళాశాలపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నాయకులు మహేష్, సుజిత్ తదితరులున్నారు.

వాహనాల తనిఖీ



సిరికొండ: ఎన్నికల నేపథ్యంలో మండల కేంద్రంలో ఫ్లయింగ్ స్క్వాడ్ ఆఫీసర్ లక్ష్మణ్ ఆధ్వర్యంలో శుక్రవారం వాహనాలను తనిఖీ చేశారు. మండల కేంద్రంతో పాటు కొండూర్, న్యావనంది, పెద్దవాల్గోట్, గడ్కోల్ తదితర గ్రామాల్లో వాహనాల తనిఖీలు చేపట్టారు.

అలరించిన ఫ్రెషర్స్ డే



ధర్పల్లి: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం నిర్వహించిన ఫ్రెషర్స్ డే వేడుకలు ఎంతో అలరించాయి. ఈసందర్భంగా సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులకు స్వాగతం పలికారు. విద్యార్థులను ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపాల్ రజీయోద్దీన్ మాట్లాడుతూ.. ప్రభుత్వ కళాశాలలో వసతులు, సౌకర్యాలు వినియోగించుకొని విద్యార్థులు చక్కగా చదువుకోవాలని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని అలరించాయి. అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

బీసీలకు 34 సీట్లు కేటాయించాలి



ఖలీల్‌వాడి: ఉదయపూర్ డిక్లరేషన్ ప్రకారం బీ సీలకు శాసన సభ ఎన్నికలలో 34 సీట్లు కేటాయించాలని ఇంగ్లండ్ ఐటీసీ ఉపాధ్యక్షుడు సుధాకర్‌గౌడ్ అన్నారు. ఢిల్లీలో పలువురు సీనియర్ కాంగ్రెస్ నాయకులను శుక్రవారం ఆయన కలిశారు. రాబోయే తెలంగాణ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలవాలంటే బీసీలకు 34 సీట్లు కేటాయిస్తే బీసీ వర్గాలు కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా ఉంటాయని తెలిపారు. కేంద్ర కాంగ్రెస్ కమిటీ సభ్యులు, సామాజిక న్యాయం సాధికారత కన్వీనర్ సల్మాన్ ఖుర్షీద్‌ను కలిసి వినతిపత్రం అందించినట్లు సుధాకర్‌గౌడ్ తెలిపారు.

బదిలీపై వెళ్లిన వారిని రిలీవ్ చేయాలి



నిజామాబాద్‌అర్బన్: బదిలీపై వెళ్లిన వారిని వెంటనే రిలీవ్ చేయాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(తపస్) జిల్లా ప్రధాన కార్యదర్శి భట్టు బద్రినాథ్ డిమాండ్ చేశారు. ఈమేరకు శుక్రవారం డీఈవో కార్యాలయంలో అసిస్టెంట్ ఏడీ నాగజ్యోతికి వారు వినతిపత్రం అందజేశారు. తపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బద్రీనాథ్, సంఘ ప్రతినిధులు రామానుజాచారి, సురేందర్, తిరుపతి పాల్గొన్నారు.

దర్జీలకు అండగా బీఆర్ఎస్ ప్రభుత్వం

- అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేశ్‌గుప్తా
- నగరంలో పద్మశాలీ, మేరు కులస్తుల ఆత్మీయ సమ్మేళనం



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న పద్మశాలీలు



సమావేశంలో మాట్లాడుతున్న అర్బన్ ఎమ్మెల్యే గణేశ్‌గుప్తా

నిజామాబాద్‌నాగారం: ఒకప్పుడు దర్జీలు అధ్వానంగా జీవించేవారని, రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత వారికి ఆర్థిక సహాయంతో పాటు రాయితీలు ఇచ్చి అండగా నిలిచిందని అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేశ్‌గుప్తా పేర్కొన్నారు. నగరంలోని శ్రీరామగార్డెన్‌లో శుక్రవారం మేరు కులస్తుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మేరు కులస్తుల ఆత్మ గౌరవానికి ప్రతీకగా రూ. 40లక్షలతో భవనం నిర్మించామన్నారు. కులమతాలకు అతీతంగా అభివృద్ధి పనులకు నిధులు కేటాయించామన్నారు. నగరంలో పోటాపోటీగా అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. మరింత అభివృద్ధి కోసం మరోసారి కారు గుర్తుకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. మేయర్ నీతూకిరణ్, సిర్పరాజు, సామ హనుమంతురావు, కొత్తూరు చంద్రకాంత్, మంతెన దశరథ్, ఎన్ను సుదర్శన్ పాల్గొన్నారు.

పద్మశాలీల ఆధ్వర్యంలో..

నిజామాబాద్‌నాగారం: నగరంలోని గాయత్రీనగర్ వేంకటేశ్వర కల్యాణ మండపంలో శుక్రవారం నగరంలోని 15 పద్మశాలి సంఘాల తర్పల సభ్యులతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. కార్యక్రమానికి అర్బన్ ఎమ్మెల్యే గణేశ్‌గుప్తా హాజరై, మాట్లాడారు. ఐకమత్యానికి నిదర్శనం పద్మశాలీ సోదరులు అని పేర్కొన్నారు. సంఘ ప్రతినిధులు గుజ్జెటి వెంకటనర్సయ్య, మురళి, సిరిగాదా ధర్మపురి, సత్యపాల్, పుల్గం హనుమాండ్లు, దీకొండ యాదగిరి, బిళ్ల మహేష్, చింత మహేష్, రాపెల్లి గురుచరణం, గంగరాజు, శివలింగం, బింగి మోహన్ పాల్గొన్నారు.

అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలివ్వాలి



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా నాయకులు

ఖలీల్‌వాడి: అర్హులైన నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు పార్టీ నగర్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి, కలెక్టరేట్ ఏవోకు వినతిపత్రం ఇచ్చారు. ఈసందర్భంగా పార్టీ నగర కార్యదర్శి సుధాకర్, డివిజన్ సహాయ కార్యదర్శి సాయగౌడ్ లు మాట్లాడుతూ.. అర్హులైన నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చేవరకు పోరాటం ఆపేది లేదన్నారు. ఓట్లు కావాలంటే, నిరుపేదలకు ప్లాట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. నాయకులు గంగమల్లు, గంగారాం, అశుర్, నారాయణ, లక్ష్మి, సుమలత, రాజేష్, అమూల్య, సావిత్రి, లలిత, మల్లేష్, అక్బర్, విజయ, కళావతి, నర్సింలు, గంగాధర్, సంతోష్ ఉన్నారు.

ఘనంగా బతుకమ్మ పండుగ



నిజామాబాద్‌అర్బన్: జిల్లా కేంద్రంలోని ఆర్యనగర్‌లో గల ఫ్యూచర్ లైన్ స్కూల్లో శుక్రవారం బతుకమ్మ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ప్రియంక మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ అని తెలిపారు. పండుగ విశిష్టతను విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయినులు బతుకమ్మ పాటలు పాడి, నృత్యాలు చేస్తూ పండుగను జరుపుకున్నారు. ఉపాధ్యాయినులు స్వప్న, శ్రీలత, సుమలత, మంజుల, గౌతమి పాల్గొన్నారు.

ప్రజల సమస్యలకు త్వరలో పరిష్కారం





తాడ్‌బిలోలిలో మహిళలతో మాట్లాడుతున్న మేడపాటి ప్రకాష్‌రెడ్డి.. బోధన్ పట్టణంలో..

రెంజల్(బోధన్): స్థానిక ప్రజల సమస్యలకు త్వరలో పరిష్కారం లభిస్తుందని, వచ్చే ఎన్నికల్లో బీజేపీని ఆదరించి అవకాశం కల్పించాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మేడపాటి ప్రకాష్‌రెడ్డి కోరారు. చాయ్ పే చర్చ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని తాడ్‌బిలోలి, బోర్గాం గ్రామాల్లో స్థానికులతో ఆయన సమావేశమై అక్కడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వచ్చే నెలలో జరిగే ఎన్నికల్లో అవినీతి పార్టీకి అధికారం ఇవ్వకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకునాలని ఆయా గ్రామాల ప్రజలకు సూచించారు. లేదంటే తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుందని పేర్కొన్నారు. ఆయా గ్రామాల బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

ఎన్డీఎస్ఎల్ కార్మికుల దీక్షలకు మద్దతు

బోధన్: పట్టణంలోని ఎన్డీఎస్ఎస్ ఫ్యాక్టరీ ఎదుట కార్మికులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలకు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మేడపాటి ప్రకాష్‌రెడ్డి మద్దతు ప్రకటించారు. శుక్రవారం దీక్ష శిబిరాన్ని ఆయన సందర్శించి, మాట్లాడారు. ఫ్యాక్టరీ మూసివేత వల్ల వందలాది కార్మిక కుటుంబాలు ఉపాధి కోల్పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. బీజేపీ అధికారంలోకి రాగానే షుగర్ ఫ్యాక్టరీని స్వాధీనం చేసుకుని పూర్వవైభవం తెస్తామని పేర్కొన్నారు. కార్మికులు, చెరుకు రైతులకు అండగా నిలుస్తామని తెలిపారు. నాయకులు సుధాకర్ చారి, కార్మిక నాయకులు పాల్గొన్నారు.

బంగారు బతుకమ్మ పుస్తకావిష్కరణ



నిజామాబాద్ సిటీ: నగరంలోని అఖిల భారతీయ భగవద్గీత కేంద్ర ప్రచార మండలి గీత భవనంలో శుక్రవారం రచయిత్రి సౌమ్యశర్మ రచించిన బంగారు బతుకమ్మ పుస్తకావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా మండలి అధ్యక్షుడు నర్సింహచారి మాట్లాడుతూ.. మహిళలకు సకల సౌభాగ్యలను ప్రసాదించే బతుకమ్మ ఆటపాటలతో పాటు ఎన్నో అమూల్యమైన విషయాలను పరిశీలన చేసి రచయిత్రి సౌమ్య శర్మ పుస్తకాన్ని లోకానికి అందించారని కొనియాడారు. మండలి ప్రతినిధులు ప్రభాకర్‌రావు, నరేందర్‌రావు షిండే, అరెట్టి లక్ష్మీనారాయణ, చంద్రశేఖరశర్మ, యోగ రామచంద్రం, జీఎం శంకర్, వెంకటస్వామి పాల్గొన్నారు.

ప్రజావ్యతిరేక విధానాలపై నేతలను నిలదీయాలి



సమావేశంలో మాట్లాడుతున్న దాసు

ఆర్మూర్‌టౌన్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై నేతలను నిలదీయాలని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి దాసు ప్రజలకు పిలుపునిచ్చారు. పట్టణంలోని ఐఎఫ్‌టీయూ కార్యాలయంలో శుక్రవారం సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్రం ఉపాధి భద్రతను విస్మరించారని, కార్మిక వ్యతిరేక నాలుగు లెబర్‌కోడ్‌లను తీసుకువచ్చారన్నారు. వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ సంస్థకు అంటగడుతున్నారని అన్నారు. సీఎం కేసీఆర్ దళితున్ని ముఖ్యమంత్రిగా చేస్తానని, అర్హత కలిగిన దళిత కుటుంబానికి మూడెకరాల భూమి ఇస్తానని మాట ఇచ్చి మోసం చేశారన్నారు. పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలను నిలదీస్తూ, ఉద్యమించి, మెరుగైన సమాజం కోసం ఐక్యంగా పోరాడాలని పేర్కొన్నారు. నాయకులు సూర్య శివాజీ, ఖాజా మొయినుద్దీన్, బాలయ్య, అబ్దుల్, రవి తదితరులు పాల్గొన్నారు.

నియామకం



ఖలీల్‌వాడి: కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా అధ్యక్షుడిగా వైశాక్షి సంతోష్ నియమితులయ్యారు. ఈమేరకు కాంగ్రెస్ రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షుడు మిద్దెల జితేందర్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈసందర్భంగా వైశాక్షి సంతోష్ మాట్లాడుతూ.. రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపునకు కృషి చేస్తామని తెలిపారు. తన నియామకానికి సహకరించిన జిల్లా కాంగ్రెస్ శ్రేణులకు ధన్యవాదాలు తెలిపారు.

శని అమావాస్యకు ముస్తాబైన ఆలయం



కోనేరు వద్ద భక్తుల భద్రత కోసం ఏర్పాట్లు చేస్తున్న సిబ్బంది

ఎడపల్లి(బోధన్): మండలంలోని జానకంపేటలో గల శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం, అష్టముఖికోనేరును ఆలయ సిబ్బంది శుక్రవారం ముస్తాబు చేశారు. శనివారం అమావాస్య రోజు అష్టముఖి కోనేరులో స్నానాలు ఆచరించేందుకు భక్తులు భారీగా తరలిరానున్నారు. భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లను పూర్తిచేశామని ఆలయ అధికారులు తెలిపారు.

పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న వైద్యాధికారులు

రుద్రూర్: ప్రజలు పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని మండల ఆరోగ్య విస్తరణ అధికారి గోవర్ధన్ పేర్కొన్నారు. పోతంగల్ మండలం దోమలెడ్గి, కారేగాం, హంగర్గా గ్రామాల్లో శుక్రవారం ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో ఆయన, వైద్య సిబ్బందితో కలిసి పర్యటించారు. ప్రజలకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. దోమల పట్ల అప్రమత్తంగా ఉండాలని, లార్వాను గుర్తించి తొలగించే విధానంపై అవగాహన కల్పించారు. వ్యాధులు వస్తే నిర్లక్ష్యం చేయకుండా ఆరోగ్య కేంద్రాల్లో చికిత్స చేయించుకోవాలని సూచించారు. హెల్త్ సూపర్‌వైజర్ సాయికుమారి, ఆరోగ్య కార్యకర్తలు సవిత, విజయ, ఆశలు రేష్మ, కరుణ ఉన్నారు.

ఉపాధ్యాయుడికి ప్రధాని అభినందన

డిచ్‌పల్లి: మండలం రాంపూర్ ఉన్నత పాఠశాల భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడు ఖత్రి శ్రీనివాస్‌కు ప్రధాని నరేంద్రమోదీ నుంచి అభినందనపత్రం వచ్చిందని హెచ్ఎం గోవర్ధన్ ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో ప్రధాని చేపట్టిన పరీక్షా పే చర్చ కార్యక్రమం ఆన్‌లైన్‌లో జరిగినపుడు శ్రీనివాస్ పాల్గొని నిర్మాణాత్మక సలహాలను అందించారన్నారు. దీంతో ఆయనకు ప్రధాని కార్యాలయం నుంచి అభినందనపత్రం గురువారం పోస్టుద్వారా వచ్చినట్లు తెలిపారు.

పీహెచ్‌డీ సాధించిన శ్రీనివాస్‌కు..



తెయూ(డిచ్‌పల్లి): తెలంగాణ యూనివర్సిటీ సారంగాపూర్ ఎడ్యుకేషన్ క్యాంపస్ బీఈడీ కాలేజీలో అకాడమిక్ కన్సల్టెంటుగా పని చేస్తున్న వన్నెలదాసు శ్రీనివాస్ ఇటీవల నాగార్జున యూనివర్సిటీ నుంచి పీహెచ్‌డీ డాక్టరేట్ సాధించారు. ఈసందర్భంగా శ్రీనివాస్‌ను శుక్రవారం తెయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ యాదగిరి అభినందించారు.

పరామర్శ



ఖలీల్‌వాడి: బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకుడు ముత్యాల సునీల్‌రెడ్డి కుమార్తె సమన్వి అనారోగ్యంతో మృతి చెందింది. దీంతో నిజామాబాద్ తొలి మేయర్, కాంగ్రెస్ నాయకుడు ధర్మపురి సంజయ్ శుక్రవారం మెండోరా మండలంలోని సావెల్ గ్రామంలో సమన్వి పార్థివదేహానికి నివాళులు అర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు.

నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవాలి



కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న కాంగ్రెస్ రూరల్ ఇన్‌చార్జి డాక్టర్ భూపతిరెడ్డి

డిచ్‌పల్లి: ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన తర్వాత కూడా నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలో అధికార బీఆర్ఎస్ పార్టీ నాయకులు నిబంధనలు ఉల్లంఘిస్తున్నారని, వారిపై తగిన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ రూరల్ ఇన్‌చార్జి డాక్టర్ ఆర్.భూపతిరెడ్డి డిమాండ్ చేశారు. ఈమేరకు శుక్రవారం ఆయన కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతును కలిసి లిఖిత పూర్వక ఫిర్యాదు అందజేశారు. ఈ సందర్భంగా భూపతిరెడ్డి మాట్లాడుతూ.. రూరల్ నియోజకవర్గంలో గృహలక్ష్మి, దళితబంధు, బీసీబంధు మంజూరు పత్రాలతో పాటు వివిధ అభివృద్ధి పనులకు నిధుల మంజూరు ప్రొసీడింగ్స్‌ను లబ్ధిదారులకు అందజేస్తున్నారని కలెక్టర్‌కు వివరించారు. ఎన్నికల కోడ్ అమలులో ఉండగా ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించడం ఎన్నికల కమిషన్ రూల్స్‌కు వ్యతిరేకమని, విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు. నాయకులు ముప్పగంగారెడ్డి ఉన్నారు.

బంజారా పూజారులకు నిధులు, వేతనాలు ఇవ్వాలి



సమావేశంలో అభివాదం చేస్తున్న నాయకులు

నిజామాబాద్‌నాగారం: బ్రాహ్మణ పూజారులతో సమానంగా బంజారా పూజారులకు ధూపదీప నైవేద్యం నిమిత్తం ప్రభుత్వం నిధులతో పాటు, పూజారులకు వేతనాలు మంజూరు చేయాలని బంజారా పూజారుల సంఘం అధ్యక్షుడు రమేష్ డిమాండ్ చేశారు. నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం నిజామాబాద్, కామారెడ్డి ఉమ్మడి జిల్లాల బంజారా పూజారులు సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆల్ ఇండియా జైహింద్ పార్టీ నిజామాబాద్ రూరల్ అభ్యర్థి అడ్వకేట్ బాలరాజుకు మద్దతుగా తీర్మానం చేశారు. ఈమేరకు బాలరాజుకు 'బి' ఫారంను సంఘ ప్రతినిధులు రమేష్ మహరాజ్, నారాయణ మహరాజ్, చరణ్ మహరాజ్ అందజేశారు. ఈసందర్భంగా సంఘం అధ్యక్షుడు రమేష్ మహరాజ్ మాట్లాడుతూ.. తండాల్లో బంజారా ఆరాధ్య దైవం సేవలాల్ జగదాంబమాత ఆలయాలు కట్టిన పూజారులపై రాష్ట్ర ప్రభుత్వం పెట్టించిన కేసులు ఎత్తివేయాలన్నారు. అనంతరం దశరథ రామిరెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం పూజారులందరిని సమానంగా చూడాలన్నారు. సంఘ ప్రతినిధులు నారాయణ, చరణ్, బలరాం, కిషన్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ గెలుపు కోసం పనిచేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న బాజిరెడ్డి జగన్

మోపాల్: నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ గెలుపు కోసం పార్టీ కార్యకర్తలందరు ఐక్యంగా పనిచేయాలని ధర్పల్లి జెడ్పీటీసీ బాజిరెడ్డి జగన్ పేర్కొన్నారు. మండలంలోని నర్సింగ్‌పల్లిలో శుక్రవారం ఆయన బీఆర్ఎస్ ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిజామాబాద్ రూరల్‌లో ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ గెలుపును ఎవరు ఆపలేరని, భారీ మెజారిటీ కోసమే కార్యకర్తలు పనిచేయలన్నారు. ఈసందర్భంగా స్థానిక నాయకత్వం, ప్రజాప్రతినిధులు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నుడా చైర్మన్ ఈగ సంజీవరెడ్డి, ఐడీసీఎంఎస్ చైర్మన్ సాంబారు మోహన్, మండలాధ్యక్షుడు శ్రీనివాస్, సీనియర్ నాయకులు శ్రీనివాస్‌రావు, లింగన్న, భూమయ్య, నరేష్‌నాయక్, సర్పంచులు ముత్యంరెడ్డి, ఉమాపతిరావు, మోహన్‌రెడ్డి, మధు, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక



డిచ్‌పల్లి: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు పండిత్, సోమ రాష్ట్రస్థాయి అండర్ -19 కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ చంద్రవితల్ శుక్రవారం తెలిపారు. ఈసందర్భంగా ఆయన విద్యార్థులను అభినందించారు. ఈ నెల 17, 18, 19వ తేదీల్లో సంగారెడ్డి జిల్లా సదాశివపేట్‌లో జరగనున్న రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో విద్యార్థులు పాల్గొంటారని ఆయన తెలిపారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	60,600	వెండి (కిలో)	74,500
22 క్యారెట్స్	55,888		

- నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	180
		లైవ్	160
స్కిన్‌లెస్	240	మటన్	750

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	10	20	గాజరుగడ్డ	30	50
బెండకాయ	30	50	పచ్చిమిర్చి	30	60
బీరకాయ	30	50	దోసకాయ	20	40
దొండకాయ	25	50	ఆలుగడ్డ	17	30
బీర్నిసుకాయ	50	75	గోబిగడ్డ	10	20
కాకరకాయ	30	60	గోబిపువ్వు	30	60
వంకాయ	30	60	బీట్‌రూట్	30	60
పాలకూర	40	60	కరివేపాకు	40	60
మెంతికూర	80	100	చామగడ్డ	40	60
కొత్తిమీర	70	90	గోరుచిక్కుడు	40	60
పుదీనా	60	80	చిక్కుడుకాయ	60	80
క్యాప్సికం	40	60			

- సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

- స్క్రీన్-1: మ్యాడ్-2023-(తెలుగు)- 1.30, 7.30 : తంతిరాం చాప్టర్-2-10.25
- స్క్రీన్-2: చిన్న(తెలుగు)-10.40; నగిలేటికథ(తెలుగు)-10.30; మధురపూడి గ్రామం(తెలుగు)-4.30; స్కంద(తెలుగు)-7.30; రాక్షసకావ్యం(తెలుగు)-10.30
- స్క్రీన్-3: చిన్నా(తెలుగు)-1.30,4.30,7.30, 10.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

- స్క్రీన్-1: రాక్షసకావ్యం(తెలుగు)-1.05; మ్యాడ్(తెలుగు)-4.00; జవాన్(హిందీ)- 6.50; స్కంద(తెలుగు)-10.15
- స్క్రీన్-2: పే పెట్రోల్(ఇంగ్లీష్)-1.20; స్కంద(తెలుగు)- 3.35; గాడ్(తెలుగు)-7.05; మ్యాడ్(తెలుగు)-10.00
- స్క్రీన్-3: నీతోనే నేను (తెలుగు)-12.00; మధురపూడి గ్రామం(తెలుగు)-2.45; పే పెట్రోల్(ఇంగ్లీష్)-5.05,7.20; నగిలేటి కథ(తెలుగు)-9.35
- స్క్రీన్-4: తంతిరాం(తెలుగు)-2.20; చిన్నా(తెలుగు)-4.40; ది క్యార్పెస్ట్(ఇంగ్లీష్)-7.40; మిషన్ రాణిగంజ్(హిందీ)-10.15

దేవి: మ్యాడ్ (తెలుగు)-11.15,2.15; రూల్స్ రంజన్(తెలుగు)-6.00,9.15

నటరాజ్: నీతోనే నేను (తెలుగు)

లలితామహల్: యూనివర్సిటీ(తెలుగు)

విజయ్: స్కంద (తెలుగు)